SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 176 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | సోమవారం 14-09-2026

## అంటువ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



- వర్షాలతో అంటువ్యాధుల ముప్పు పెరగకుండా అప్రమత్తం
- మలేరియా, డెంగ్యూ జ్వరాల తగ్గుదలకు క్షేత్రస్థాయిలో చర్యలు ముమ్మరం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

వర్షాల నేపథ్యంలో అంటువ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్, టైఫాయిడ్, నీరు--ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పరిస్థితిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు మిగతా 2లో

## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ల సదస్సు నిర్ణయాల్ని పక్కాగా అమలు చేయండి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా సేవ నేపథ్యంలో 17 నుంచి నెల రోజుల పాటు రాష్ట్ర బీజేపీ 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.
- ఆ కార్యక్రమాన్ని వివరించేందుకు బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలోని బృందం సీఎంతో భేటీ అయింది.
- సేవా సంకల్ప్ అభియాన్ గురించి మాధవ్ వివరించారు. స్పందించిన చంద్రబాబు... 'కేంద్రం నుంచి అందుతున్న సహకారం, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి' అని బీజేపీ నేతలకు సూచించారు.
- రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17న విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా సేవ నేపథ్యంలో 17 నుంచి నెల రోజుల పాటు రాష్ట్ర బీజేపీ 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఆ కార్యక్రమాన్ని వివరించేందుకు బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మిగతా 2లో

## వైసీపీలో కీలక మార్పులు.. పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్



- వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తల పదవుల్లో మార్పులు
- వైవీ సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డిలకు కీలక బాధ్యతలు
- రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా బీరక సురేంద్రబాబు
- డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా పోరాట కమిటీ ఏర్పాటు
- న్యాయ పోరాటం కోసం ప్రత్యేకంగా లీగల్ సెల్ నియామకం

వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు నేతలకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ మిగతా 2లో

## భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు సక్సెస్

- భారతదేశ అధ్యక్షతన న్యూఢిల్లీలోని ఆధునిక 'భారత్ మండపం'లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రపంచ దేశాల ప్రశంసలు అందుకుంది.
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, సభ్య దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒక బలమైన ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం సాధించడంలో ప్రధాని నరేంద్ర మోదీ అద్భుతమైన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శించారు.




భారతదేశ అధ్యక్షతన న్యూఢిల్లీలోని ఆధునిక 'భారత్ మండపం'లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రపంచ దేశాల ప్రశంసలు అందుకుంది. మిగతా 2లో

## పార్టీలో మమ్మల్ని టార్గెట్ చేశారు.. కొండా సురేఖ హాట్ కామెంట్స్

- మంత్రి పదవి పోయిందన్న బాధ లేదు.. కానీ!: కొండా సురేఖ
- తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానన్న ప్రచారాన్ని కొట్టిపారేసిన కొండా సురేఖ
- మంత్రి పదవి పోయినందుకు బాధ లేదు, కానీ కారణం చెప్పకపోవడమే ఆవేదన కలిగించింది



పదవులు వస్తుంటాయ్.. పోతుంటాయ్, ప్రజల్లో ఉండేవాళ్లే అసలైన నాయకులని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఇవాళ వరంగల్ నగరంలో నిర్వహించిన కార్యకర్తలు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మిగతా 2లో

## రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు



- డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై జగన్ ఆరోపణలకు మంత్రి లోకేశ్ కౌంటర్
- రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానిస్తున్నారని విమర్శ
- బాక్సర్ పెద్ద అప్పలరాజు నేషనల్ ఛాంపియన్ అని వెల్లడి
- ఆధారంగా సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన లోకేశ్
- డీఎస్సీ స్కామ్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గట్టిగా బదులిచ్చారు. రాజకీయ విమర్శల కోసం రాష్ట్రం గర్వించదగ్గ క్రీడాకారుడిని అవమానించడం తగదని హితవు పలికారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు."పెద్ద అప్పల రాజు ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ బాక్సర్. ఆయన నేషనల్ ఛాంపియన్. ఆయన సెమీఫైనల్ వీడియోలు ఇప్పటికీ దూరదర్శన్‌లో ఉన్నాయి. మిగతా 2లో

## రోశయ్య దూరదృష్టితోనే తెలంగాణకు మిగులు బడ్జెట్

### బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం: సీఎం

- కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టళ్ల ఏర్పాటు
- నన్ను నా కుటుంబ సభ్యుల కంటే ముందు గుర్తించింది రోశయ్యే..
- ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదలు ఉన్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని పేర్కొన్నారు.
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ భగాయత్‌లో ఆదివారం శంకుస్థాపన చేశారు.
- దివంగత మాజీ గవర్నర్, మాజీ సీఎం రోశయ్యపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు.
- రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని తెలిపారు. రాష్ట్రం విడిపోయినా రోశయ్య విగ్రహం.. హైదరాబాద్‌లో ఉండాలని తాము నిర్ణయించామని వెల్లడించారు
- తాను సుదీర్ఘకాలం రాజకీయాల్లో రాణిస్తానని రోశయ్య గుర్తించారని చెప్పారు.



ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదలు ఉన్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ భగాయత్‌లో ఈరోజు (ఆదివారం) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దివంగత మాజీ గవర్నర్, మాజీ సీఎం రోశయ్యపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని తెలిపారు. రాష్ట్రం విడిపోయినా రోశయ్య విగ్రహం.. హైదరాబాద్‌లో ఉండాలని తాము నిర్ణయించామని వెల్లడించారు. తాను సుదీర్ఘకాలం రాజకీయాల్లో రాణిస్తానని మిగతా 2లో

## రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలి




- అధికారికంగా విమోచన దినోత్సవం జరిపే వరకూ పోరాడతాం: రాంచందర్‌రావు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు.
- ఈ విషయమై బీఆర్ఎస్ సర్కారును బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తవమన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ విషయమై బీఆర్ఎస్ సర్కారును బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తవమన్నారు. 2017 జనవరి నాలుగో తేదీన ఎమ్మెల్సీగా తాను ఫీజు రీయింబర్స్‌మెంట్, మిగతా 2లో

## పెన్షన్లు తీసుకొనే వారిని చంద్రబాబు తాగు బోతులుగా చిత్రీకరిస్తున్నారు.

### 'చంద్రబాబు వాటర్ మెన్ కాదు.. క్వార్టర్ మెన్'

- చంద్రబాబు వాటర్ మెన్ కాదు.. క్వార్టర్ మెన్.. మంచి నీరు ఇవ్వలేదు.. మందు మాత్రం ఇస్తున్నారంటూ మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు.
- రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, కేకే రాజు, వరుదు కళ్యాణి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి పాల్గొన్నారు.



చంద్రబాబు వాటర్ మెన్ కాదు.. క్వార్టర్ మెన్.. మంచి నీరు ఇవ్వలేదు.. మందు మాత్రం ఇస్తున్నారంటూ మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. ఆదివారం విశాఖ నగర వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. మిగతా 2లో

## వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు



- మట్టి వినాయకుడిని పూజించాలి: హరీశ్‌రావు
- విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి
- మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మిగతా 2లో

## వైసీపీ ఎమ్మెల్సీ పిల్‌పై హైకోర్టు మందలించడం వారికి చెంపపెట్టు

### ఆరోపణలు ఆపకపోతే ప్రజాగ్రహం తప్పదు

- కూటమి ధర్మంతో స్థానిక పోరుకు సిద్ధం
- మెగా డీఎస్సీపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందన్న మంత్రి దుర్గేశ్
- రికార్డు సమయంలో 16,347 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడి
- డీఎస్సీని అడ్డుకునేందుకు వైసీపీ 335 పిటిషన్లు వేసిందని ఆరోపణ
- విజయవాడ పార్లమెంట్ సమన్వయ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల భాగస్వామ్యం



కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రంగా ఖండించారు. నిరాధారమైన ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విజయవాడలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మిగతా 2లో

సీమకిరణం కర్నూలు నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు సక్సెస్

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, సభ్య దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒక బలమైన ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం సాధించడంలో ప్రధాని నరేంద్ర మోదీ అద్భుతమైన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శించారు.భారత్ ప్రత్యేక చొరవతో ఈ కీలక సదస్సు అత్యంత విజయవంతంగా ముగిసింది.ఈ చారిత్రక సదస్సులో సౌదీ అరేబియాతో సహా మొత్తం పూర్తిస్థాయి సభ్య దేశాలన్నీ పాల్గొన్నాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఘర్షణలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బ్రిక్స్ దేశాలు ఒక సంయుక్త తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఏ దేశం పేరునూ నేరుగా ప్రస్తావించకుండానే, అన్ని పక్షాలు సంయమనం పాటించాలని మరియు పరిస్థితిని మరింత దిగజార్చే చర్యలకు దూరంగా ఉండాలని ఈ ప్రకటన ద్వారా గట్టి సందేశం ఇవ్వబడింది.ప్రపంచ ప్రఖ్యాత మీడియా సంస్థలు ఈ సదస్సు విశేషాలను ప్రముఖంగా కవర్ చేశాయి. పౌర మౌలిక సదుపాయాలు మరియు అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను 'జపాన్ టైమ్స్' తీవ్రంగా తప్పుబట్టగా, గ్లోబల్ ట్రేడింగ్, సప్లై చైన్ మరియు ఇంధన సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసేందుకు సమష్టి కృషి అవసరమని 'అల్ జజీరా' కొనియాడింది. అలాగే అమెరికన్ పత్రికలైన 'న్యూయార్క్ టైమ్స్' మరియు 'వాల్ స్ట్రీట్ జర్నల్' ఈ సదస్సును మారుతున్న ప్రపంచ క్రమానికి ప్రతీకగా అభివర్ణించాయి.సదస్సు ఆరంభోపన్యాసంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, రాబోయే రెండు దశాబ్దాలకు సంబంధించి బ్రిక్స్ కూటమి కోసం ఒక గొప్ప విజన్‌ను ప్రతిపాదించారు. తీసుకున్న ప్రతి నిర్ణయం పక్కాగా అమలయ్యేందుకు ఒక బలమైన యంత్రాంగం ఉండాలని సూచించారు. ఎవరితోనూ వైరం లేకుండా, అందరినీ కలుపుకుంటూ సాగే సమిష్టి అభివృద్ధి విధానమే తమ లక్ష్యమని మోదీ స్పష్టం చేయడాన్ని రష్యా వార్తా సంస్థ 'టాస్' ప్రత్యేకంగా ప్రస్తావించింది.ఈ శిఖరాగ్ర సమావేశంలో భాగంగా నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ వాణిజ్యం, పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతికత మరియు ఆర్థిక సవాళ్లపై విస్తృతంగా చర్చించింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, చిన్న-మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి, మరియు అంతర్గత వాణిజ్య బలోపేతం కోసం ఈ ఫోరమ్ చేసిన కీలక సిఫార్సులు సదస్సు తుది ప్రకటనలో స్పష్టంగా ప్రతిఫలించాయి

## పార్టీలో మమ్మల్ని టార్గెట్ చేశారు.. కొండా సురేఖ హాట్ కామెంట్స్

తాను ఎంపీటీసీ నుంచి మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. కష్టకాలంలో కార్యకర్తలంతా తన వెన్నంటి నిలిచారని పేర్కొన్నారు. గతంలో ఒక నాయకుడిని నమ్ముకుంటే ఆ బంధం అలా కొనసాగేదని.. ఇప్పుడు అవకాశవాద రాజకీయం పెరిగిపోయిందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కొండా ఫ్యామిలీకి గుర్తింపు ఉందన్నారు. వైఎస్ జగన్ కోసం క్షణం ఆలోచించకుండా మంత్రి పదవికి రాజీనామా చేశానని తెలిపారు. వైఎస్ ఉన్నన్నాళ్లు తమను కంటికిరెప్పలా కాపాడారని కామెంట్ చేశారు.తనపై ఢిల్లీ కి ఫిర్యాదులు ఇచ్చేవాళ్లు ఉన్నారని వైఎస్ అనేవారని, ఆయన చనిపోయాక పార్టీలోని కొందరు తమను టార్గెట్ చేశారని తెలిపారు. రాష్ట్రం విడిపోయాక కేసీఆర్ తమను పిలిచి అవకాశం ఇచ్చారని, వరంగల్ ఈస్ట్‌లో పరిస్థితులను మీరైతేనే సెట్ చేయగలరని ఆయన అన్నట్లు పేర్కొన్నారు. కానీ, పరకాలను వదిలి వెళ్లడం తమదే పొరపాటని అన్నారు. నాడు రేవంత్ అన్న రైతుల కోసం పాదయాత్ర చేస్తే మొదట సపోర్టు ఇచ్చింది తానేనని కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రేవంత్ లాంటి మాస్ లీడర్ కావాలని కోరుకున్నది తానేనని పేర్కొన్నారుతాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్టుగా కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కొండా సురేఖ ఫుల్ స్టాప్ పెట్టారు. ఆ వార్తలన్నీ నిరాధారమైనవని, కేవలం కల్పిత కథనాలని ఆమె కొట్టిపారేశారు. తన భర్త కొండా మురళితో కలిసి ఆదివారం వరంగల్‌లో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు."మేము కాంగ్రెస్‌లోనే పుట్టాం, కాంగ్రెస్‌లోనే పెరిగాం. మాకు వేరే పార్టీలోకి వెళ్లాలనే ఆలోచన లేదు" అని కొండా సురేఖ తేల్చిచెప్పారు. గతంలో కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. తమను ఎవరూ బయటకు పంపలేదని గుర్తుచేశారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గం నుంచి తనను తొలగించడంపై మాట్లాడుతూ.. పదవి పోయినందుకు వ్యక్తిగతంగా ఎలాంటి బాధ లేదని, కానీ ఎందుకు తొలగించారో కారణం చెప్పకపోవడం ఆవేదన కలిగించిందని అన్నారు. మంత్రి పదవి ఒక అలంకారం మాత్రమేనని, తనకు అప్పగించిన మూడు శాఖలను ఎలాంటి అవినీతికి తావులేకుండా నడిపించానని తెలిపారు.పార్టీ మార్పు ప్రచారం నేపథ్యంలో అధిష్ఠానం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, తాను పార్టీ వీడటం లేదని వారికి స్పష్టం చేశానని సురేఖ వెల్లడించారు. ఈ క్రమంలో తన భర్త కొండా మురళికి త్వరలో పదవి ఇస్తామనే సంకేతాలు కూడా అధిష్ఠానం నుంచి వచ్చాయని ఆమె తెలిపారు.

## రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు

రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించడం ఇప్పటికైనా ఆపండి జగన్ గారు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. తన వ్యాఖ్యలకు ఆధారంగా బాక్సర్ అప్పలరాజు ఆడుతున్న పాత వీడియోను కూడా ఆయన షేర్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపణలు చేస్తుండడం తెలిసిందే. నిన్న తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ అక్రమాలపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.క్రీడల కోటాలో జరిగిన అక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. అసలు జరగని క్రీడలకు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి, కొందరికి పరీక్ష కూడా నిర్వహించకుండానే ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఆ తప్పుడు సర్టిఫికెట్లను ధ్రువీకరించింది, నియామకాలు జరిపింది కూడా వారేనని విమర్శించారు. ఈ విషయంపై అధికారులు కూడా సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారని, సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లు అసలైనవో కావో నిర్ధారించలేకపోతున్నారని తెలిపారు. ఈ కుంభకోణంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎందుకు స్పందించడం లేదని జగన్ ప్రశ్నించిన నేపథ్యంలో, తాజాగా లోకేశ్ ఓ వీడియో ఆధారంతో కౌంటర్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలి

విద్యార్థుల స్కాలర్షి?పలు, విద్యావ్యవస్థ దుస్థితిపై గళమెత్తిన అంశం మండలి రికార్డుల్లో ఉన్నదని గుర్తు చేశారు. బకాయిలు చెల్లించనందువల్లే పలు కాలేజీలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జీవో 97 ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్‌ను ఇంటిగ్రేట్ చేసి.. పూర్తిగా పాలిటెక్నిక్ కోర్సులను ఎత్తేయడానికి కుట్ర చేస్తోందన్నారు. ఢిల్లీలో 'చాత్రోంకీ గూంజ్ అని రాహుల్ గాంధీ ఉపన్యాసాలిస్తుంటే.. తెలంగాణలో మాత్రం లాఠీలతో విద్యార్థులను చితక బాదుతున్నారని మండి పడ్డారు. సమస్యల పరిష్కారానికి బీజేపీ కార్యకర్తలు కాలేజీలకెళ్లి సేకరించిన సుమారు 8 లక్షల మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాలను సమర్పించడానికి సీఎం కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని రాంచందర్‌రావు ఆరోపించారు.మరోవైపు, రిటైర్డు డీసీపీ శ్రీనివ్ష?సతోపాటు సూర్యాపేట జిల్లాలోని ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు, యువకులు బీజేపీలో చేరారు. వారికి రాంచందర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, అబిడ్స్‌లోని మెథడిస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో తెలంగాణ విమోచన కమిటీ ఆధ్వర్యంలో 'తెలంగాణ విమోచనం-జాతీయ వాదుల పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య వక్తగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. సెప్టెంబరు 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరిపే వరకూ పోరాడతామన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే అత్యంత వైభవంగా, అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. ఈ నెల 17న ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే విమోచన దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలి రావాలని కోరారు.

## అంటువ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

కేసులు పెరుగుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మలేరియా ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో మందు పిచికారీ, దోమతెరల పంపిణీ, దోమల పిల్లల నిర్మూలనను ముమ్మరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి దోమల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.ప్రతి శుక్రవారం 'ఇతీఎ ఋఎ' (ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటిని తొలగించే కార్యక్రమం)ను సమర్థంగా నిర్వహించాలని, ప్రజల భాగస్వామ్యంతో దోమల పెరుగుదల ప్రాంతాలను తొలగించాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాల నుంచి వచ్చే వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పరిస్థితి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పారిశుద్ధ్య, దోమల నియంత్రణ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. కేసుల రిపోర్టింగ్ వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు ఇతర చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. కేసులు కేసులు నమోదు పరిమితికి మించి పెరుగుతున్నప్పుడు వెంటనే అలర్టులు అన్ని స్థాయిలోని వారికి వచ్చేలా వ్యవస్థను రూపొందించుకోవాలని స్పష్టం చేశారుఆగస్టు 30 నాటికి రాష్ట్రంలో 7,895 మలేరియా కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 6,172 కేసులు నమోదయ్యాయి. దీంతో ఈ ఏడాది కేసులు 27.9 శాతం పెరిగాయి.అయితే అల్లూరి సీతారామరాజు, పోలవరం, విజయనగరం ప్రాంతాల్లో మలేరియా కేసులు కాస్త పెరిగాయి.

## వైసీపీలో కీలక మార్పులు.. పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్

పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధానంగా ప్రాంతీయ సమన్వయకర్తల (రీజనల్ కోఆర్డినేటర్ల) నియామకాల్లో ఈ మార్పులు జరిగాయి.తాజా మార్పుల ప్రకారం.. ఎంపీ వై.వి. సుబ్బారెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. గతంలో ఆయన కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను పర్యవేక్షించేవారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి ప్రకాశం జిల్లాల సమన్వయ బాధ్యతలను అప్పగించారు. ఇక మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉమ్మడి నెల్లూరు జిల్లా బాధ్యతలకు పరిమితం చేశారు.ఇదే క్రమంలో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గానికి చెందిన బీరక సురేంద్రబాబును రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. వీటితో పాటు డీఎస్సీ-2025లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు ఒక పోరాట కమిటీని, న్యాయపోరాటం కోసం లీగల్ సెల్‌ను కూడా జగన్ ఏర్పాటు చేశారు.డీఎస్సీ పోరాట కమిటీలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తమడం కల్పలత, పానుగంటి చైతన్య, రవిచంద్ర ఉండగా.. లీగల్ సెల్‌లో పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జీవీఎస్ కిషోర్‌లను సభ్యులుగా నియమించారు.

# రోశయ్య దూరదృష్టితోనే తెలంగాణకు మిగులు బడ్జెట్

రోశయ్య గుర్తించారని చెప్పారు. ఆర్థిక లావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని తెలిపారు.కుటుంబ సభ్యుల కంటే ముందుగా తనను రోశయ్యనే గుర్తించారని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప్పల్ భగాయత్‌లో ఆర్య వైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ... 2007లో తాను మొదటిసారి శాసనమండలికి వెళ్లినప్పుడు దూకుడుగా మాట్లాడితే రోశయ్య తనను పిలిచి మాట్లాడారని అన్నారు. ఈ మధ్య కాలంలో రాజకీయ నాయకులు చదువుకుని మాట్లాడేవాళ్లు తగ్గిపో యారని, నువ్వు హోం వర్క్ చేస్తే నీకు మంచి రాజకీయ భవిష్యత్ ఉందని చెప్పారన్నారు. కొంత దూకుడు తగ్గిస్తే భవిష్యత్ లో మంచి నాయకుడు అవుతావని చెప్పారన్నారు. తన సొంతవారి కంటే ముందు తనను రోశయ్యనే గుర్తించారని చెప్పారు. చాలాసార్లు రోశయ్యతో తాను సంవా దన చేశావాడినని అన్నారు. ఆయన చురకలు అంటించేవారే కానీ తిట్టేవారు కాదని చెప్పారు. అందుకే రాష్ట్రం విడిపోయినా అలాంటి నాయకుడి విగ్రహాన్ని హైదరాబాద్‌లో పెట్టామని అన్నారు.రోశయ్య బతికున్నప్పుడు తమ గ్రామాన్ని విడిచి నాలుగు దశాబ్దాలు అయ్యిందని, బల్కంపేటనే తన ఊరని, తాను హైదరాబాదీ నేనని చెప్పారన్నారు. మంచైనా చెడైనా హైదరాబాద్ తోనే తనకు అనుబంధం ఏర్పడిందన్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పదహారు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చాలా మంది ముఖ్యమంత్రులు మారారని కానీ ఆర్థికమంత్రి మారలేదని, రోశయ్యనే ఆర్థికమంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు 16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉండటానికి కారణం రోశయ్యనే అని చెప్పారు. భారతదేశం నుండి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు ఎవరనే చర్చ వస్తే అది మహాత్మాగాంధీనే అని చెప్పి తీరాల్సిందే అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన గాంధీని ఆదర్శంగా తీసుకొని ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

**నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే..**

కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్యవైశ్యులని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే. గ్రామంలో ఎంత పేదవారైనా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరులు. గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది వీరే. ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులని.. అవి వ్యవసాయం, వ్యాపారం. మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారు. జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు సమయంలో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యనే. ఆయనకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. శాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని.. అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని నన్ను ఆశీర్వదించారు. నన్ను ముందు గుర్తించింది రోశయ్యనే.. ఆయనను విమర్శించే వారు కాదని, తిట్టే వారు కాదని.. రోశయ్య చురకలు వేసేవారు. రాష్ట్రం విడిపోయినా ఆయన గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు రోశయ్య విగ్రహం ఏర్పాటుపైన కొంతమంది విమర్శలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'నాలుగు దశాబ్దాల క్రితమే నేను హైదరాబాద్‌కు వచ్చాను. మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య అన్నారు. ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం. ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తారు. ప్రపంచస్థాయి నాయకుడు ఒకే ఒక్కరూ మహాత్మా గాంధీ. ప్రపంచంలో ఏ దేశం పోయినా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరు. భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ. ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణం. అనేక మంది ఆర్యవైశ్య ప్రముకులు కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషించారు. పొట్టి శ్రీరాములు పోరాటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. దేశ సమగ్రత కోసం గాంధీ ప్రాణాలిస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారు. ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు. ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడాలి. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుంది.

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నేతృత్వంలోని బృందం సీఎంతో భేటీ అయింది. సేవా సంకల్ప్ అభియాన్ గురించి మాధవ్ వివరించారు. స్పందించిన చంద్రబాబు... 'కేంద్రం నుంచి అందుతున్న సహకారం, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి' అని బీజేపీ నేతలకు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17న విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఓబీసీ మోర్చా సమావేశంలో ఆయన మాట్లాడారు.కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలు పక్కాగా అమలయ్యేలా సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. ఈ నెల 10, 11 తేదీల్లో జరిగిన కలెక్టర్ల సదస్సులో పలు నిర్ణయాలను తీసుకున్నారు. గతంలో మాదిరి కాకుండా ఈ సారి నిర్ణయాల అమలు కచ్చితంగా జరగాలని సీఎం భావిస్తున్నారు. ఆయా శాఖల సెక్రటరీలు, హెచ్‌వోడీలకు ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని సీఎస్ సాయిప్రసాద్‌ను ఆదేశించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన జిల్లాలు, రాష్ట్రస్థాయి అధికారుల నుంచి వివరణ కోరాలని సీఎంవోకు ఆదేశించారు. అకారణంగా, అలసత్వం కారణంగా ఫైళ్లు క్లియర్ చేయని, నిర్ణయాలు తీసుకోని వారి జాబితా తయారు చేయాలని సీఎం కార్యాలయ అధికారులను ఆదేశించారు. సరైన కారణం లేకుండా ఫైళ్లను డిస్పోజ్ చేయని అధికారుల వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే బెస్ట్ ప్రాక్టీసెస్‌గా గుర్తించిన అంశాలు అన్ని జిల్లాల్లో అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నిర్ణయాలు జిల్లా స్థాయిలో అమలుపై తన జిల్లా పర్యటన సందర్భంగా పరిశీలిస్తానని సీఎం స్పష్టం చేశారురాష్ట్ర వైద్యరంగంలో సంజీవని పథకం గేమ్‌చేంజర్‌గా మారనుందని సీఎం చంద్రబాబు అన్నారు. వచ్చే జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి శనివారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వారిద్దరూ సందర్శించి, ప్రారంభించారు. అనంతరం విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్‌టెక్ పార్క్ ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వైద్యారోగ్య రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం గత 12ఏళ్లలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. దేశంలో మెడికల్ సీట్లను 51వేల నుంచి రెండింతలకు పైగా పెంచిందని తెలిపారు. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాని మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధ కేంద్రాల ద్వారా పేదలకు మందులు అందుతున్నాయని చెప్పారు. అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వంటశాలను ఫార్మసీగా, ఆహారాన్నే ఔషధంగా భావించాలని, ఆ దిశగా ఆరోగ్య పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ధ్యానం, ప్రాణాయామం, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చనని పేర్కొన్నారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీని దేశంలోనే నం.1 స్థానంలో నిలుపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంజీవని కార్యక్రమంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రశంసలు కురిపించారు. వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితిని తగ్గిస్తూ, ఆరోగ్య సేవలను ఇంటి ముందుకు తీసుకొచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఆలోచన అని కొనియాడారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలను నమోదు చేసి సమగ్ర ఆరోగ్య రికార్డులను రూపొందించడం ఎంతో ఆకట్టుకుందని, దీనిని జాతీయ స్థాయిలో అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని నడ్డా ప్రకటించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ సీసీబీలతో రాష్ట్రవ్యాప్తంగా 500 పడకలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం ఈ బ్లాక్‌ల నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని, కేవలం రూ.28 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వాటా నిధులు కేటాయించి రూ.250 కోట్లతో వీటి నిర్మాణం చేపట్టామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన చేతుల్లో ఉందని, చంద్రబాబు విజన్, నిబద్ధత కలిగిన నాయకుడని నడ్డా ప్రశంసించారు. ఉమ్మడి, విభజిత రాష్ట్రం అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేమని, ఇప్పుడు కొత్త ఏపీని సృష్టిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ముందస్తుగా వ్యాధులను గుర్తించడం, నివారణ, మెరుగైన చికిత్సతో పాటు అందుబాటు ధరల్లో వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్రం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. వంటశాలే ఫార్మసీ- ఆహారమే ఔషధం అని చంద్రబాబు చెప్పిన మాటలు అక్షరాలా నిజమని నడ్డా పేర్కొన్నారు.రాష్ట్ర ఆరోగ్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రధాని మోదీకి, మంత్రి నడ్డాకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్లే ఇటువంటి అభివృద్ధి సాధ్యమవుతోందని చెప్పారు.

# పెన్షన్లు తీసుకొనే వారిని చంద్రబాబు తాగు బోతులుగా చిత్రీకరిస్తున్నారు.

రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, కేకే రాజు, వరుదు కళ్యాణి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించారు.ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. మూడు రోజులకు ఒకసారి మంచి నీరు ఇస్తున్నారు.. వేలాది బోర్లు ఎండిపోతున్నాయి. మంచి నీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం ఉంటే ఎంత.. పోతే ఎంత? ఇప్పుడే ఇలా ఉంటే ఎండాకాలంలో మంచి నీటి పరిస్థితి ఏమిటి? మంచి నీటి సమస్యను పరిష్కరించడంలో చంద్రబాబు విఫలమయ్యారు" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. వెన్నుపోటు పార్టీ మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ అయితే వైఎస్సార్సీపీది వెన్ను చూపని పార్టీ. యాదవ సామాజిక వర్గానికి సాధారణ మహిళను జీవీఎంసీ మేయర్‌గా వైఎస్ జగన్ చేశారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను చంద్రబాబు మేయర్ పీఠం నుంచి దించేశారు. చంద్రబాబు నైజం యూజ్ అండ్ త్రో పాలసీ.రుషి కొండపై భవనం కడితే తప్పుడు ప్రచారం చేశారు. కూటమి పాలనలో విశాఖ నగరంలో కొండలను పిండి చేస్తున్నారు. రూపాయికి చాక్లెట్ కూడా రాదు. కానీ ఎకరా భూమి 99 పైసలకు ఇచ్చేస్తున్నారు. మూడు రోజులకు ఒకసారి వాటర్ ఇచ్చేవాడు వాటర్ మ్యాన్ నా? చంద్రబాబు చేసిన మోసాన్ని గడప గడపకు తీసుకువెళ్లాలి. పెన్షన్లు తీసుకొనే వారిని చంద్రబాబు తాగు బోతులుగా చిత్రీకరిస్తున్నారు. పేకాట ఆడే వారికి డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చారు"అని కన్నబాబు దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. "అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం కోసం రూ.2 లక్షల 40 వేల కోట్లు ఖర్చు చేయాలి. మూడేళ్లలో కేవలం 32 వేల కోట్ల ఖర్చు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడులా పని చేయాలి. కూటమికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు" అని ఆమె పేర్కొన్నారు.విశాఖ నగర వైఎస్సార్సీపీ అధ్యక్షులు కేకే రాజు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి. స్థానిక సమస్యలు మీద పెద్ద ఎత్తున పోరాటం చేయాలి. వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించాలి. చెప్పిన హామీలు కంటే ఎక్కువగా వైఎస్ జగన్ అమలు చేశారు. విశాఖకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. యాదవులకు విశాఖ మేయర్ పదవి వైఎస్ జగన్ ఇచ్చారు. జీవీఎంసీలో కీలకమైన పదవులు బడుగు బలహీన వర్గాలు వారికి ఇచ్చారు" అని ఆయన వివరించారు.ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో కేవలం 148 రోజుల రికార్డు వ్యవధిలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని దుర్గేశ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కకూడదనే దురుద్దేశంతో వైఎస్సార్‌సీపీ ఏకంగా 335 పిటిషన్లు వేసిందని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు తీవ్రంగా మందలించడం వైఎస్సార్‌సీపీకి తగిలిన గట్టి చెంపపెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు.నోటిఫికేషన్ విడుదల నుంచి మెరిట్ జాబితాల ప్రకటన, ఫిర్యాదుల పరిష్కారం వరకు ప్రతి అంశాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచి నియామక ప్రక్రియను చేపట్టామని స్పష్టం చేశారు.

# వైసీపీ ఎమ్మెల్సీ పిల్‌పై హైకోర్టు మందలించడం వారికి చెంపపెట్టు

మూడేళ్లలో కేవలం 32 వేల కోట్ల ఖర్చు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడులా పని చేయాలి. కూటమికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు" అని ఆమె పేర్కొన్నారు.విశాఖ నగర వైఎస్సార్సీపీ అధ్యక్షులు కేకే రాజు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి. స్థానిక సమస్యలు మీద పెద్ద ఎత్తున పోరాటం చేయాలి. వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించాలి. చెప్పిన హామీలు కంటే ఎక్కువగా వైఎస్ జగన్ అమలు చేశారు. విశాఖకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. యాదవులకు విశాఖ మేయర్ పదవి వైఎస్ జగన్ ఇచ్చారు. జీవీఎంసీలో కీలకమైన పదవులు బడుగు బలహీన వర్గాలు వారికి ఇచ్చారు" అని ఆయన వివరించారు.ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో కేవలం 148 రోజుల రికార్డు వ్యవధిలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని దుర్గేశ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కకూడదనే దురుద్దేశంతో వైఎస్సార్‌సీపీ ఏకంగా 335 పిటిషన్లు వేసిందని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు తీవ్రంగా మందలించడం వైఎస్సార్‌సీపీకి తగిలిన గట్టి చెంపపెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు.నోటిఫికేషన్ విడుదల నుంచి మెరిట్ జాబితాల ప్రకటన, ఫిర్యాదుల పరిష్కారం వరకు ప్రతి అంశాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచి నియామక ప్రక్రియను చేపట్టామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో రోస్టర్, హారిజాంటల్ విధానాలను కచ్చితంగా పాటించామన్నారు. కనీస అవగాహన లేకుండా 'బ్రిడ్జ్' క్రీడపై వైఎస్సార్‌సీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసిందని, ఇప్పుడు మంత్రి నారా లోకేశ్ మరో డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించడంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయని దుర్గేశ్ పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటిస్తూ భాగస్వామ్య పక్షాలన్నీ కలిసికట్టుగా పోటీ చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. విజయవాడలోని భారతి నగర్ లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కూటమి సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జనసేన పార్టీ తరపున తూర్పు నియోజకవర్గం, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అమ్మిశెట్టి వాసు, బండి కోమలి, మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం విజయవాడ తూర్పు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. కూటమి లోని టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య స్థానాల కేటాయింపును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్టానం ఉమ్మడిగా నిర్ణయిస్తాయి.ఏ పార్టీకి ఎక్కడ బలం ఉందో పరిశీలించి, ఆ స్థానాల్లో సదరు పార్టీ పోటీ చేసేలా చర్యలు ఉంటాయి. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా, అత్యంత స్పష్టతతో అంతిమంగా అధినేతల ఆమోదంతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ముందుకు సాగుతుంది. ప్రజాస్వామ్య విలువల పట్ల అపరిమితమైన విశ్వాసం ఉన్న కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి క్లీన్ స్వీప్ చేయడం ఖాయం..

# వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు

అమర్నాథ్ అన్నదాత సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది 10 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం.. మంచి కార్యక్రమమని అభినందించారు. ఆనాడు పార్వతీదేవి నలుగు మట్టితోనే వినాయకుడిని తయారుచేసిందని వెల్లడించారు.రసాయనాలతో వినాయకుడిని తయారు చేస్తే ఊరందరికీ నష్టం జరుగుతుందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. మట్టి వినాయకుడికి పూజ చేస్తేనే ప్రకృతికి, దేవునికి ఆనందం.. ప్రజలకు ఆరోగ్యమని వ్యాఖ్యానించారు. ప్రతి ఊరికి మట్టి వినాయకుల విగ్రహాలను పెడతామని చెబితే పర్మినెంట్ షెడ్డును తాను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని మాటిచ్చారు. ఈ ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.విఘ్నేశ్వరుడు దేవుడే కాకుండా ప్రజలందరికీ మార్గదర్శకుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక విగ్రహాన్ని ఎంత పెద్దగా పెట్టామన్నది ముఖ్యం కాదని.. ఎంత భక్తిశ్రద్ధలతో పూజించామన్నదే ముఖ్యమన్నారు. ఊరికి ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజించాలని తాను గతంలో చెప్పానని గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా, వార్డులోనైనా ఒక్కటే ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే తాను పర్మినెంట్ షెడ్డు నిర్మించి ఇస్తానని పిలుపునిచ్చారు...రసాయనాలతో కూడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేయడంతో నీళ్లలో ఉండే జీవరాశులు చనిపోవడంతో పాటు భూమి కలుషితమై ప్రజా ఆరోగ్యానికి కీడు చేసే క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు... వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు ఉన్నాయి. ఆయన పెద్ద తల గొప్పగా ఆలోచించమని చెబుతుంది... పెద్ద చెవులు ప్రజల మాట వినాలని చెబుతాయి... చిన్న కళ్లు లక్ష్యంపై దృష్టి పెట్టాలని చెబుతాయి. ఆయన తొండం పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని నేర్పుతుంది. అందుకే గణపతి కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదు... మన జీవితానికి మార్గదర్శకుడన్నారు..ప్రకృతిని ప్రేమించి, పుష్పాలను ప్రేమించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ వారిదన్నారు. దక్షిణ భారతదేశం లోనే అమర్నాథ్ అన్నా సేవ సమితి ప్రసిద్ధిగాంచిం దన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 16 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలందించడం గొప్ప విషయమన్నారు.

# కర్నూలులో వినాయక నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం : మంత్రి టీజీ భరత్

కేసి కెనాల్, నన్నూర్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి టీజీ భరత్





**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఆదివారం కర్నూలులోని వినాయక ఘాట్ వద్ద కేసీ కాలువ, నన్నూర్ టోల్ ప్లాజా వద్ద హంద్రీనీవా ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లు, నీటి లభ్యత, భద్రత, మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సుంకేసుల బ్యారేజీలో గత 20 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యల్పంగా 0.288 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉందని మంత్రి తెలిపారు. దీంతో సుంకేసుల బ్యారేజీ నుంచి నేరుగా కేసీ కాలువకు నిమజ్జనం కోసం నీటిని విడుదల చేసే పరిస్థితి ఈసారి లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించామన్నారు. వినాయక ఘాట్ వద్ద కేసీ కాలువలో ఎన్నడూ లేని విధంగా రెండు వైపులా గోడలు నిర్మించి ట్యాంక్ తరహాలో నీటిని నిల్వ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పంప్‌హౌస్ నుంచి ప్రతిరోజూ వృథాగా పోతున్న సుమారు 20 లక్షల లీటర్ల నీటిని కేసీ కాలువకు తరలించి, వినాయక ఘాట్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ట్యాంక్‌లో నిల్వ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో క్రేన్లు, ఇతర అవసరమైన సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం హంద్రీనీవాలో నీటి ప్రవాహం బాగుందని, వినాయక నిమజ్జనం సమయంలో కూడా నిరంతర నీటి ప్రవాహం ఉండే అవకాశం ఉందన్నారు. కేసీ కాలువ, నన్నూర్ టోల్ గేట్ వద్ద హంద్రీనీవా ప్రాంతాలను .వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు పరిశీలించాలని మంత్రి సూచించారు. కమిటీ సభ్యుల పరిశీలన, వారి నిర్ణయం ఆధారంగా నిమజ్జనానికి సంబంధించిన తుది ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. వచ్చే జూన్ వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూనే వినాయక నిమజ్జనాన్ని కూడా ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులో రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా వినాయక నిమజ్జనం నిర్వహించేలా ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కోడుమూరులో 15 మద్యం షాపుల లైసెన్స్ రెన్యువల్ విధివిధానాలపై అవగాహన

రెన్యువల్ ఫీజు చెల్లింపునకు సెప్టెంబర్ 21 చివరి గడువు



**కోడుమూరు, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా కోడుమూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 14 ఏ4 రిటైల్ మద్యం షాపులు, గీత కులాల వారికి రిజర్వు చేసిన ఒక మద్యం షాపు కలిపి మొత్తం 15 రిటైల్ మద్యం షాపుల లైసెన్సుల రెన్యువల్‌కు సంబంధించిన విధివిధానాలను కర్నూలు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యం. సుధీర్ బాబు లైసెన్స్‌దారులకు వివరించారు. కోడుమూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో లైసెన్స్ రెన్యువల్‌కు సంబంధించిన ఫీజులు, బ్యాంక్ గ్యారంటీ, పర్మిట్ రూమ్ లైసెన్స్ తదితర అంశాలపై అధికారులు వివరించారు.

**రెన్యువల్ ఫీజు ఇలా..**

2025--26 సంవత్సరానికి సంబంధించి రిటైల్ ఎక్సైజ్ టాక్స్ రేట్‌లో 38 శాతం రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా జనరల్ కేటగిరీ షాపులకు రూ.27.20 లక్షలు, గీత కులాల షాపుకు రూ.13.60 లక్షలు రెన్యువల్ ఫీజుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని 2026 సెప్టెంబర్ 21 సాయంత్రం 5 గంటల్లోపు ఏపీ బీసీఎల్ వెబ్‌సైట్‌లోని సి ఎఫ్ ఎం ఎస్ లాగిన్ ద్వారా చెల్లించాలని సూచించారు.

**2026--27 రిటైల్ ఎక్సైజ్ టాక్స్..**

2026--27 సంవత్సరానికి సంబంధించి జనరల్ కేటగిరీ షాపులకు రూ.71.50 లక్షలు, గీత కులాల షాపుకు రూ.35.20 లక్షలు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మొత్తాల్లో ఎటువంటి మార్పు లేదని పేర్కొన్నారు. రెన్యువల్ పొందిన షాపుల లైసెన్స్‌దారులు ఒక సంవత్సరం కాల పరిమితికి సంబంధించిన ఒక వాయిదా మొత్తానికి బ్యాంక్ గ్యారంటీ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. జనరల్ కేటగిరీ షాపులకు రూ.17,87,500, గీత కులాల షాపుకు రూ.8,93,750 మేర బ్యాంక్ గ్యారంటీ సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. రెన్యువల్ పొందిన షాపులకు సంబంధించిన రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను ఒకేసారి లేదా నాలుగు వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.

**పర్మిట్ రూమ్ లైసెన్స్ తప్పనిసరి**

రెన్యువల్ పొందే అన్ని మద్యం షాపులకు పర్మిట్ రూమ్ లైసెన్స్ తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకు జనరల్ కేటగిరీ షాపులకు రూ.7.50 లక్షలు, గీత కులాల షాపుకు రూ.5 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తాన్ని ఏకమొత్తంగా లేదా మూడు వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉందని వివరించారు. మద్యం షాపుల లైసెన్స్ రెన్యువల్‌కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం కోడుమూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి

-తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్ బాబు



**సీతారామపురం, సెప్టెంబర్ 13 (సీమ కిరణం న్యూస్):** విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్ బాబు ఆకాంక్షించారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో పాటు ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలి**

ఈ సందర్భంగా వికాస్ బాబు మాట్లాడుతూ గణనాథుడు జ్ఞానం,శుభం, విజయానికి ప్రతీకగా భక్తులచే పూజలందుకుంటున్నారని తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి కుటుంబంలో శాంతి, ఆనందం వెల్లివిరియాలని, ప్రజలు చేపట్టే ప్రతి మంచి కార్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తికావాలని కోరుకున్నారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి**

వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని వికాస్ బాబు సూచించారు. ప్రకృతికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా పూజలు నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**ఐక్యత,సోదరభావంతో వేడుకలు**

వినాయక చవితి వేడుకలు ప్రజలందరిలో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేలా జరగాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని కోరారు.గణనాథుని దివ్య ఆశీస్సులతో మండల ప్రజల ఇళ్లలో శాంతి,సంతోషం, సౌభాగ్యం నిండాలని,ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు చేకూరాలని పసుపులేటి వికాస్ బాబు ప్రార్థించారు.

## గూడూరు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు


ప్రశాంత వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలి : ఎస్సై బి. రాజా కుళ్లాయప్ప



**గూడూరు, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా గూడూరు మండల ప్రజలకు గూడూరు ఎస్సై బి. రాజా కుళ్లాయప్ప హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని ఎస్సై బి. రాజా కుళ్లాయప్ప కోరారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గూడూరు మండల ప్రజల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

## వెల్దుర్తి మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకుందాం : వెల్దుర్తి ఎస్సై నరేష్



**కర్నూలు క్రైమ్/ వెల్దుర్తి, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల ప్రజలకు వెల్దుర్తి ఎస్సై నరేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరారు. అదేవిధంగా పండుగ సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహించాలని ఎస్సై నరేష్ సూచించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి : 4వ పట్టణ సీఐ విక్రమ సింహా

కర్నూలు జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన 4వ పట్టణ సీఐ విక్రమ సింహా



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా ప్రజలకు కర్నూలు 4వ పట్టణ సీఐ విక్రమ సింహా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన కోరారు. పండుగ సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వేడుకలను నిర్వహించుకోవాలని సీఐ విక్రమ సింహా సూచించారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ




**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్) :** వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు-భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సైతం జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రతి ఇల్లు సుఖసంతోషాలు, సౌభాగ్యాలతో కళకళలాడాలని, ప్రజల జీవితాల్లోని విఘ్నాలన్నీ తొలగిపోయి ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలు మరింత ఫలవంతం కావాలని వారు ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను వినియోగిస్తూ పండుగను పర్యావరణహితంగా నిర్వహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కర్నూలు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రధాన సంపాదకులు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కే. నజీర్

ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలి



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా ప్రజలకు సీమకిరణం తెలుగు దినపత్రిక, మహా జ్యోతి తెలుగు దినపత్రిక ప్రధాన సంపాదకులు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కే. నజీర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. వినాయకుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, జిల్లా ప్రజలందరికీ శుభం కలగాలని ఎస్.కే. నజీర్ ఆకాంక్షించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఎస్సై అనిల్‌కుమార్



**ప్యాపిలి సెప్టెంబర్ 13 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలంలోని జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిగురుమా సర్కిల్‌లో ఎస్సై అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను ఎస్సై అనిల్ కుమార్ పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కలిసిమెలిసి సోదరభావంతో వినాయక చవితి వేడుకలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు.. షేర్ చేయవద్దు.



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది , మీడియా మిత్రులకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సోదరభావం, మత సామరస్యంతో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని వినాయక మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విగ్రహాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, రాత్రి వేళల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిబంధనల మేరకు మాత్రమే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, మత పెద్దలు, యువత, ప్రజాప్రతినిధులు, మీడియా మరియు అన్ని వర్గాల వారు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను ప్రజలు నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయకుండా నిజానిజాలను నిర్ధారించుకునేందుకు వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు లేదా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత స్థానిక పోలీసులకు, డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్):** జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని కృపతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. విఘ్నేశుని ఆశీస్సులతో చేపట్టే ప్రతీ కార్యంలోనూ విజయం సిద్ధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా స్పందిస్తూ, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. రసాయన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక ప్రతిమలను పూజించి, పర్యావరణ హితంగా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పురవీధుల్లో ఘనంగా శ్రీకృష్ణుని ప్రతిమ పల్లకి సేవ



**ప్యాపిలి సెప్టెంబర్ 13 (సీమ కిరణం న్యూస్) :** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవా సమితి మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 4 నుంచి 13వ తేదీ వరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు భగవద్గీత శ్లోకాల పారాయణం నిర్వహించారు. ఆదివారం వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుని ప్రతిమను పుష్పాలతో అలంకరించి పల్లకిపై ప్రతిష్ఠించి పట్టణంలోని పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిగీతాలు ఆలపిస్తూ పల్లకి సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నల్లమేకల పల్లె సత్యం, ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక సభ్యులు బోయ కేశవ,రాఘవ, రమణ, రామాంజి, రమేష్,మధు, రమేష్, శివ ప్రసాద్, మధు నాయుడు, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు

## జాతీయ ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న ఏ.ఈ నాగరాజ్ గౌడ్



**డోన్ టౌన్, సెప్టెంబర్ 13, సీమ కిరణం న్యూస్):** జాతీయస్థాయి పురస్కారం డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏఈ నాగరాజు గౌడు కు పుట్టపర్తి లో జరిగిన జాతీయ కేంద్రా వినియోగదారుల సమైక్య కన్జ్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ చైర్మన్ అభిషేక్ శ్రీ వాస్తవ చేతుల మీదుగా సన్మానించి ఏమంటుందో అందజేసి జాతీయ ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య చైర్మన్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యి కమిషనర్ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మూర్తి తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది గౌరీ శంకర్, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వినియోగదారుల సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.ఈ నాగరాజు మాట్లాడుతూ వినియోగదారుల ఉద్యమం 12 -1-1996 స్వామి వివేకానంద జయంతి రోజు డోన్ తలూకా వినియోగదారుల రక్షణ సంఘం ఏర్పాటు చేసి అప్పటినుండి 31 సంవత్సరాలు ప్రభుత్వం నుండి గాని ప్రజల నుండి గాని ఎటువంటి నిధులను సేకరించకుండా వినియోగదారులకు సేవలు అందించినందుకు జాతీయ స్థాయి పురస్కారములు అందుకోవడము చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని సేవలను వినియోగదారులకు ప్రజలకు అందజేస్తానని ఆయన తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్) :** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం, ఆనందం నిండాలని ఆయన ఆకాంక్షించారు. గణనాథుడి దయతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక (పర్యావరణహిత) విగ్రహాలనే ప్రతిష్ఠించి, పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# డోన్ లో మట్టి గణేష్ విగ్రహాల ను ఉచిత పంపిణీ చేసిన డోన్ డీఎస్పీ పి. శ్రీనివాస్








**డోన్ టౌన్, సెప్టెంబర్ 13,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ సమైక్యాంధ్ర కట్ట దగ్గర శ్రీ గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో భక్తులకు వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోన్ డీఎస్పీ పి. శ్రీనివాస్ హాజరయ్యారు. శ్రీ గణేష్ కేంద్ర సమితి అధ్యక్షులు కోట్రికె వెంకట ఫనిరాజ్, కార్యదర్శులు సందు వెంకటరమణ, ఏదుల హనుమంతరెడ్డిల నేతృత్వంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మొదటి విగ్రహాన్ని డీఎస్పీ పి. శ్రీనివాస్ చేతుల మీదుగా భక్తులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీఐ ఇంతియాజ్ భాషా కూడా భక్తులకు విగ్రహాలను ప్రదానం చేశారు. ఈ విగ్రహాల పంపిణీలో భాగంగా సమితి వారు దాదాపు 600 గణేష్ విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందజేశారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందాం:లి డీఎస్పీ ఈ సందర్భంగా డీఎస్పీ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. డోన్ పట్టణంలో సాంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించిన 7 ఉత్తమ మండపాలకు ప్రత్యేకంగా సత్కారం చేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. అనంతరం పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉచిత విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో శ్రీ గణేష్ కేంద్ర సమితి కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నంద్యాల జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగను జరుపుకోవాలి : అదనపు ఎస్పీ ఖాదర్ బాష



**నంద్యాల క్రైమ్, సెప్టెంబర్ 13, (సీమకిరణం న్యూస్) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా ప్రజలకు జిల్లా అదనపు ఎస్పీ ఖాదర్ బాష హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను ప్రసాదించే శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని అదనపు ఎస్పీ ఖాదర్ బాష కోరారు. వినాయక చవితి సందర్భంగా నంద్యాల జిల్లా ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది.



ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.

# మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

# ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెల్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్‌కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. దయానా కిడ్స్ షో: కిడ్స్ దయానా షోలో చిన్న అమ్మాయి దయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.


# భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా



రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు.



బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాధ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.

**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com